విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, జనవరి 2024

వైసీపీకి గుడ్‌బై టీడీపీలోకి 17వ వార్డు కార్పొరేటర్

విశాలాంధ్ర బ్యూరో– కర్నూలు: కర్నూలు నగర 17వ వార్డు కార్పొరేటర్ క్లైపా పద్మాలతారెడ్డితోపాటు ఆయన తండ్రి కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి అశోకా ఇంజనీరింగ్ కాలేజిల అధినేత అశోక్‌కుమార్‌రెడ్డిలు వైసీపీకి రాజీనామ చేసి గురువారం లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి లోకేష్ పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీలోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని , వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాకు వరిగింది లేమి లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా రాకపోగా ఉన్న పరిశ్రమలు కూడా పోయాయన్నారు. జిల్లాలో టీడీపీ వియంకు కృషిచేస్తామన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి తదితరులు ఉన్నారు.

అసమ్మతితో పార్టీని వీడిన సుబ్బారెడ్డి కుటుంబం

- అధికార పార్టీతో వాటాల లొల్లి
- స్వలాభం కోసమే పార్టీ వీడినట్లు ఆరోపణలు

విశాలాంధ్ర - కల్లూరు: విద్యా సంస్థల అధినేత డాక్టర్ కెవి సుబ్బారెడ్డి కుటుంబం అధికార పార్టీ అసమతి తోనే పార్టీని వీడినట్లు అధికార పార్టీకి చెందిన మేధావులు పేర్కొంటున్నారు. గత కొంతకాలంగా అధికార పార్టీలో ఉన్న ప్రజాప్రతినిధుల ఒత్తిడి కాంట్రాక్ట్ వర్కుల వాటాల లోని వార్డులలో ఉద్యోగాల ఎంపిక కళాశాలలో ఉన్న సీట్ల కేటాయింపుపై తదితర సమస్యలపై అధికార పార్టీకి చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకురావడంతో ఆయన కుటుంబం అధికారపాటికి రోజురోజుకు దూరం అవుతూ వస్తున్నట్లు సమాచారం అయితే కుటుంబ సమ్మతితోనే తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు వారి కుటుంబీకుల ద్వారా తెలుస్తుంది. అందులో భాగంగా గురువారం విజయవాడలో గౌరు వెంకట రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో కేవీ సుబ్బారెడ్డి సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి , అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ సంస్థల అధినేత అశోక్ రెడ్డి,వైసీపీ 17 వ వార్డ్ కార్పొరేటర్ క్లైప పద్మలత రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాను కప్పుకొని పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలుగుదేశం పార్టీకి చెందిన కల్లూరు మండల నాయకులు తెలిపారు. అయితే గత కొన్ని రోజులుగా కెవి సుబ్బారెడ్డి కుటుంబం అధికార పార్టీ వ్యక్తులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రజాసేవ చేసేందుకే తనకుటుంబం ఎంతగానో పాటుపడుతుందని వేలాది మంది నిరుపేద కుటుంబీకుల పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి జీవన ప్రమాణాలను పెంచిన కుటుంబం సుబ్బారెడ్డి కుటుంబం అని అలాగే నగరంలో ప్రజా తీర్పుతో గెలిచి ప్రజలకు సేవలు చేసేందుకు తన కుటుంబం ముందుకు వెళుతుంటే కొంతమంది ఉద్దేశపూర్వకంగానే పనులను అడ్డుకొని వారి కుటుంబ సేవలకు అడ్డుపడడం జీర్ణించుకోలేక పార్టీని విడినట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా ఎన్నికల ముందు పార్టీని వీడి మరో పార్టీలో చేరే సభ్యుల సంఖ్య సర్వసాధారణంగానే ఉంటుందని ఒక కుటుంబం పార్టీని వీడి వెళితే పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదని అధికార పార్టీకి చెందిన నాయకులు పేర్కొంటున్నారు.

రిజిస్టర్ కార్యాలయంలో ఏజెంట్ల రాజ్యం

- తప్పుడు పత్రాలతో స్వేచ్ఛగా రిజిస్ట్రేషన్లు - ఏజెంట్ల గుప్పెట్లో రిజిస్టర్ కార్యాలయాలు
- బ్రతికిన... చనిపోయారంటూ తప్పుడు రిజిస్ట్రేషన్లు - కోర్టు చుట్టూ తిరుగుతున్న సాధారణ ప్రజానీకం
- ఏజెంట్లకు వత్తాసు పలుకుతున్న రిజిస్టర్లు - కొనుగోలుదారులను జలగల్లా పీకు తింటున్న వైనం
- ప్రజలకు చుక్కలు చూపిస్తున్న అధికారులు- లబోది దిబో మంటున్న ప్రజలు

విశాలాంధ్ర - కల్లూరు: సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏజెంట్ల రాజ్యం మూడు పూవ్వులు ఆరుకాయలుగా కొనసాగుతూ రిజిస్టర్ కార్యాలయాలు ఏజెంట్లకు గుప్పెట్లో ఉండిపోయిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కల్లూరు, కర్నూలు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో నిత్యం వందలాదిమంది కొనుగోలుదారులు అమ్మకందారులు పొలాలు, ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు బార్లు తీరుతు న్నారు. వాటిని అదునుగా తీసుకున్న ఏజెంట్లు అధికారులు మాత్రం సర్వే నెంబర్లను ఈసీలు డాక్యుమెంట్లు ఏదో ఒక కొర్రీ లు పెట్టి సమస్యలతో ఉన్న వాటిని రిజిస్టర్ చేయాలంటే ఖర్చు అవుతుంది అంటూ ప్రజలను మొదట భయభ్రాంతులకు గురి చేసి రిజిస్టర్లు త్వరగా చేయించుకోవాలని ఇప్పుడు అనువైనా అధికారులు ఉన్నారంటూ లక్షల్లో వసూలు చేస్తూ అధికారులు, ఏజెంట్లు వాటాలు వేసుకొని పంచుకొని కోట్లకు పరిగెడుతు న్నారు. కొన్ని ప్లాట్లు భూములను డబ్బులు ఇస్తే తప్పుడు రిజిస్టర్లు సైతం చేసి అర్హులైన కుటుంబీకులకు తీవ్ర అన్యాయం చేసి వారి కుటుంబాలు ఆస్తులకు సంబంధాలు లేకుండా ఏజెంట్లు అధికారులు వారి స్వలాభాల కోసం అమాయక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బాధితులు కన్నీరు మున్నీ ర వుతున్నారు. కొంతమంది తప్పుడు చలానాలు పెట్టి రిజిస్టర్ చేసుకుంటే మరి కొంతమంది కుటుంబాల్లో అందరూ బతికి ఉన్న చనిపోయారంటూ తప్పుడు డాక్యుమెంట్లు సమర్పించి రిజిస్టర్లు చేసుకొని కోట్లకు ఆర్జిస్తున్న పరిస్థితులు కల్లూరు, కర్నూలు సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో నిత్యం చోటు చేసుకుం టున్నాయి. మరికొంత రిజిస్ట్రేషన్‌లో సర్వే నెంబర్లను చేర్పులు మార్పులు చేస్తూ అసలు నెంబర్లను పక్కదావ పట్టిస్తూ తప్పుడు రిజిస్టర్లు చేసి భూముల విలువలను అప్పనంగా అనర్హులైన వ్యక్తులకు అప్పగిస్తున్న పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. కొంతమంది ఏజెంట్లు వారి ఆదాయాలు తెచ్చిపెట్టే ఏ పనైనా డబ్బులు ఇస్తే బతికి ఉన్నవాడు కూడా చనిపోయాడు అంటూ తప్పుడు డాక్యుమెంట్లు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు డబ్బులు ఇచ్చిన వ్యక్తులపై చేయడం విడ్డూరంగా ఉంది. కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తండ్రి బతికున్న చనిపోయాడు అం టూ ఇద్దరు కుమారులు ఒక అమ్మాయి ఉంటే తల్లి పేరులో ఉన్నఆస్తిని పెద్దకొడుకు రెండవ కుమార్తె ఇద్దరు కలిసి తప్పుడు రిజిస్టర్ పత్రాలు పెట్టి రిజిస్టర్ చేసుకొని చిన్న కుమారునికి ఆస్తిలో వాట లేకుండా చేసిన పరిస్థితులు కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నెలకొన్నాయి. ఇలా పైసలు ఇస్తే ఏ పనైనా సాధ్యం కానిదంటూ లేదంటూ బతికినా చనిపోయిన ఆస్తి ఉన్నా లేకపోయినా పైసలు ఇస్తే రిజిస్టర్లు చేస్తూ సాధారణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తూ తప్పుడు పత్రాలకు తప్పుడు రిజిస్టర్లకు కల్లూరు,కర్నూలు సబ్ రిజిస్టర్లు ఆద్యం పోస్తున్నా రని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న సంబంధి త అధికారులు మాత్రం వారికి వత్తాసు పలుకుతూ పైసలను వాటాలుగా వేసుకొని వంచుకొని సాధారణ ఆస్తిదారులకు తీవ్ర అన్యాయం చేస్తూ వారి కుటుంబాలను నిత్యం కోట్ల చుట్టూ సబ్ రిజిస్టర్ కార్యాలయం చుట్టూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరిగేలాగా ఏజెంట్లు సబ్‌రిజిస్టర్లు పాల్పడుతున్నారని బాధితు లు వాపోతున్నారు. పంచలింగాల గ్రామంలో ఇటీవల కాలం లో తప్పుడు చలనాలు చూయించి రిజిస్టర్ చేసుకొని ఓ కుటుంబం లబ్ధి పొందిందన ప్రభుత్వానికి భారీ గండి కొట్టిన ఆరోపణలతో నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్లో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్న పరిస్థితులు నెలకొన్నాయి. కల్లూరు మం డలం బస్తిపాడు, చిన్నటేకూరు, పందిపాడు, పర్ల, యాపర్ల పాడు, పెద్దటేకూరు, దూపాడు,లక్ష్మీపురం, పెద్దపాడు, ఉలిందకొండ,చెట్లమల్లాపురం తదితర గ్రామాల్లో అనేకమంది కుటుంబాల మధ్యఆస్తుల తగాదాలు నెలకొని ఒకరికి తెలియ కుండా మరొకరు ఏజెంట్లను కలిసి తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్టర్లు చేసుకొని మరొక కుటుంబానికి తీవ్ర అన్యాయం చేస్తు న్నట్లు ఆయా గ్రామాల్లోని బాధితులు కన్నీరు మున్నీరవుతు న్నారు. ఏజెంట్లు సబ్ రిజిస్టర్లు సాధారణ ప్రజల జీవితాలతో చెలగాటకమాడుతున్న సంబంధిత అధికారులు మాత్రం మా మూళ్ల మత్తులో తుళ్ళతువుతూ పట్టించుకోకపోవడంతో ఏజెం ట్లు సబ్ రిజిస్టర్లు ఆడింది ఆట పాడిందే పాట అన్న చందాగా రిజిస్టర్ కార్యాలయాల్లో చోటుచేసుకుంటున్నాయని వాపోతు న్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న తప్పుడు రిజిస్టర్ లపై తప్పుడు పత్రాలపై ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన కుటుంబీకులందరికీ న్యాయం జరిగేలా ప్రత్యేక చొరవ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేకపోతే భూములను ఏజెంట్లు అధి కారులు వాటాలు వేసుకొని ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు చేస్తూ సాధారణ ప్రజలకు ఆస్తుల తగాలను నిత్యం పెంచి పోషించే పరిస్థితిలో నెలకొంటున్నాయని వాటిని నియంత్రించాల్సిన అవ సరం ఎంతైనా ఉందని బాధ్యత ప్రజలు వేడుకుంటున్నారు.

ఎస్టీయూ వజ్రోత్సవాలకు తరలిరండి

విశాలాంధ్ర –హెరాళగుంద : కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో శుక్ర, శని వారాలు రెండు రోజుల పాటు జరగనున్న ఎస్టీయూ వజ్రోత్సవాలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు వై వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. కన్నడ మెయిన్ పాఠశాలలో గురువారం ఎస్టీయూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవానికి ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. 2024 ఎస్టీయూ డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి శరణప్ప ఉపాధ్యాయులు పోతురాజు, హనుమంతప్ప, పాండురంగ, శేఖరప్ప, రమేష్, మూసా, బీటీ కలందర్, వీరన్న, గాదిలింగ, శాంత, వీరమూర్తి లు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు

జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

విశాలాంధ్ర– సి.బెళగల్ : జిల్లాలోని 482 గ్రామ పంచాయతీలకు రూ.12,43,37,141లు జిల్లా పంచాయతీలకు మంజూరు అయినట్లు జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ 15వ ఆర్థిక సంఘం నిధులు రెండోవిడత అన్ టైడ్ (బేసిక్ గ్రాంట్) జిల్లాకు అనగా 482 గ్రామపంచాయతీలకు గాను పైన చెప్పిన నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.ఈనిధులు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాలని ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేస్తే అటువంటి సర్పంచులపై మరియు పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నేడు అంగన్వాడీల కలెక్టర్ కార్యాలయం ముట్టడి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అఖిలపక్షపార్టీల పిలుపు గత 31 రోజుల నుండి అంగన్వాడీ కార్మికులు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరుతూ చేస్తున్న సమె కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి 12న శుక్రవారం నిర్వహించే కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా నాయకురాలు పి.నిర్మలమ్మ, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఎస్‌యుసీఐ నాయకులు నాగన్న, టీడీపీ నాయకులు రామకృష్ణలు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్లో అంగన్వాడి కార్మికుల చేస్తున్న పోరాటానికి మద్దతుగా సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు గత 31 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నేరెత్తునట్లు వ్యవహరించడం సరికాదని వారు విమర్శించారు. అంగన్వాడీ కార్మికులకు జీతాలు పెంచితే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేవలం రూ.350 కోట్లు మాత్రమే భారం పడుతుందని, ప్రభుత్వం పెట్టే ఖర్చులో అది నామమాత్రపు ఖర్చు అన్నారు. ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోగా కార్మికులను రెచ్చగొట్టే పద్ధతిలో వ్యవహరించడం దుర్మార్గమని వారు విమర్శించారు. ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరించడం, బలవంతంగా కొంతమందిని విధుల్లోకి చేరేలా ఒత్తిడి చేయడం, పోలీసులు, సచివాల ఉద్యోగుల ద్వారా అంగన్వాడి సెంటర్లు తెరవడం సరైనపద్ధతి కాదని వారు విమర్శించారు. అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల బెదిరింపులు చేసినప్పటికీ వారు దిగిరాకపోవడంతో ఎస్మా చట్టాన్ని ప్రయోగించి లొంగ తీసుకోవాలనే ప్రభుత్వ ఆలోచన సరియైనది కాదని వారు తెలిపారు. ఎస్మా చట్టం ఎవరిపై ప్రయోగించాలో తెలియని వాళ్లు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నారని అంగన్వాడీలు అత్యవసర సేవలకు కిందకు ఎలా వస్తారని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అబద్ధాలు చెబుతూ అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేశామని కేవలం కార్మిక సంఘాల బలవంతంతోనే అంగన్వాడీల సమ్మె నడుస్తుందని చెప్పడం ఆయన అవివేకతనానికి నిదర్శనమని వారు ఘాటుగా విమర్శించారు. అందులో భాగంగానే నేడు అన్ని రాజకీయ పార్టీలు కలిసి కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడానికి జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆ రకంగా తీర్మానించడం జరిగిందని వారు తెలిపారు. కావున ప్రజలు రేపు జరిగే కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శులు ఎం.రాజశేఖర్, టి.రాముడు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు దేవకుమార్, బీఎస్పీ పార్టీ నాయకులు అరుణ్ కుమార్, మౌలాలి, జనసేన పార్టీ జిల్లా నాయకురాలు హసీనా బేగం సుమలత పద్మ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర –దేవనకొండ రూరల్ : పశుసంవర్ధక శాఖలో గత సంవత్సరం నవంబర్ నెలలో జారీ చేసిన పశుసంవర్ధక సహాయకుల కోర్సులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, రవి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్, పశు సంవర్ధక శాఖ సహాయకుల పోస్టుల అభ్యర్థులు గులాం మహబూబ్ బాషా, కురువ బాలయ్యలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రమైన దేవనకొండ నందు పశు సంవర్ధక సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శి కి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ..మన రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్ 20న పశు సంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగినదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1896 పోస్టులు విడుదల చేసిందన్నారు. 19500 పైన విద్యార్థులు పరీక్ష రాయడం జరిగినదన్నారు. దీంట్లో నకిలీ సర్టిఫికెట్లు (సర్వీస్ సర్టిఫికెట్) మార్కెట్లో లభించడంతో ఇందులో ఎక్కువగా బి.ఎస్.ఎస్ (భారత్ సేవక్ సమాజ్) అనే సర్టిఫికెట్ ను బయట మార్కెట్లో కొనుగోలు చేసుకుని వేలాదిమంది ఎగ్జామ్ రాయడం జరిగినదన్నారు. (నకిలీ సర్వీస్ సర్టిఫికెట్) భోగస్ సర్టిఫికెట్లతో ఎగ్జామ్ రాయడం జరిగినదన్నారు. దీంతో అర్హులైన అభ్యర్థులు తీవ్ర అన్యాయానికి గురయ్యే అవకాశాలు ఉన్నందున అర్హత లేని వాళ్లను తొలగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పరిశీలన చేసి నకిలీ సర్టిఫికెట్లను (సర్వీస్ సర్టిఫికెట్) ఏరివేసి, ఒరిజినల్ సర్టిఫికెట్ల అర్హత గల విద్యార్థులకు న్యాయం చేసి పోస్టింగ్ ఇస్తే వాళ్ళ జీవితాలు బాగుంటాయని తెలిపారు. ఏ.హెచ్.ఏ (అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్) కోర్సు చేసినటువంటి రాష్ట్ర విద్యార్థులు అందరి తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకుల పోస్టుల అభ్యర్థులు నాగరాజు, వినయ్, కాసిం, సుధాకర్, రాజేష్, మహేష్, అల్లా బకాష్, హరిచంద్ర, అర్జున్, ఉప్పర మహేష్, నజీర్, హరీష్, కళ్యాణ్, తరుణ్, షబ్బీర్‌లు పాల్గొన్నారు.

కోడుమూరు :పట్టణంలో సంక్రాంతి సెలవు దినాలలో కూడా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నడుపుతున్నారనీ, అలాంటి విద్యాసంస్థలను సీజ్ చేసి వాటి యొక్క గుర్తింపు రద్దు చేయలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రంగస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మండల విద్యాశాఖ అధికారులు శరభయ్య, వసంత లక్ష్మీబాయి లను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి రంగస్వామి మాట్లాడుతూ సంక్రాంతి సెలవులలో కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తురన్నారు. కావున ప్రస్తుతం ఉన్న పోటీ చదువుల వల్ల విద్యార్థులు చాలా మానసిక ఒత్తిడికి లోనవుతున్నరన్నారు.విద్యార్థులకు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించేందుకు సెలవులు ఉపయోగ పడతాయన్నారు.కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలోదొక్కి సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేయడం జరుగుతుందన్నారు.ఇలాంటి విద్యాసంస్థలను సీజ్ చేసి వాటి గుర్తింపు రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిద్దు, వీరంజినేయులు,సుధాకర్, అభి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - ఆస్పరి : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నూతన సిఐ ఎస్.హనుమంతప్ప హెచ్చరించారు. ఆస్పరి మండల పోలీస్ స్టేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ గా గుర్తించి నూతన సీఐను నియమించారు. అందులో భాగంగా చిత్తూరుజిల్లా తిరుపతిలో ఎస్ఐగా విధులు నిర్వహిన్న హనుమంతప్ప పదోన్నతిపై ఆస్పరి అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు గురువారం స్వీకరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ హనుమంతప్ప మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో అసాంఘిక శక్తులు, అపరిచిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత మద్యానికి, వ్యసనాలకు, జూదానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జూదం, మట్కా, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మండల ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు, కమ్యూనిస్టులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు నూతన బాధ్యతలు చేపట్టిన సీఐ హనుమంతప్పను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

జోహార్ డా.బాబాసాహెబ్ అంబేద్కర్

విశాలాంధ్ర–కర్నూలు లీగల్: 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం–సాన శ్రీనివాసులు, కార్పొరేటర్ 32వ వార్డ్.కల్లూరు, పాణ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడ నడి బొడ్డులో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఏర్పాటు చేయడం రాష్ట్రంలోని ప్రతిపౌరుడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే. మేమంతా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంటే ఉంటామని వైసీపీ జిల్లావైస్ ప్రెసిడెంట్ ఎస్సిసెల్ శివ తెలిపారు. ఎమ్మెల్యే, కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు 32వ వార్డులోని 80, 81, 82 సచివాలయాలలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఈ నెల 19న విజయవాడలో ప్రారంభించనున్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ, స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంఘీభావంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎసీపీ జిల్లా ఎస్సి,బీసీ విభాగాల జాయింట్ సెక్రటరీలు రాజు (సిరాజు),గోపీనాథ్, వార్డు వైసీపీ నాయకులు ముల్ల హుస్సేన్ సాహెబ్, సుందరం,షేక్షా వలి,రామన్న,అనిమిరెడ్డి,హోటల్ భాష, భూషన్న, కుల్లా యమ్మ, అబ్దుల్లా,మియ్య భాష,మాదన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదాయమిచ్చే పంటలు సాగు చేసుకోండి

విశాలాంధ్ర–సి.బెళగల్ : తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం వచ్చేటువంటి పంటలు రైతులు ఎంచుకొని వేసుకోవాలని అధికారులు తెలిపారు. గురువారం స్టార్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సి.బెళగల్ లోని మండల అభివృద్ధి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అధ్యక్షతన ఏపీ సమీకృత సాగునీరు మరియు వ్యవసాయ పరివర్తన పథకంలో భాగంగా పంట, నీరు, ప్రణాళిక అనే కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ, భూగర్భ జలశాఖల నుండి అధికారులు పాల్గొని ఆయకట్టుదారులకు సి.బెళగల్ చెరువులో సాగుచేసిన మరియు సాగు చేయబోవు పంటలకు పంట నీరు ప్రణాళికా కార్యక్రమం చేపట్టి ఆ సాగు విధానంపై రైతులకు తగు సలహాలను మరియు సూచనలను తెలియజేశారు. రైతు 150 హెక్టా మీటర్లనీరు–బోరు నుండి ఒక గంటకు వినియోగిస్తున్నారు. నూరు శాతం లో వర్షపు నీరులో 8 శాతం మాత్రమే సిబెలగల్ నేల రకాన్ని బట్టి భూమిలోనీరు ఇంకడం జరుగుతుందన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ఆదాయమిచ్చే పంటలను రైతులు ఎంచుకొని పంటలను వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరైతు భూసార పరీక్షలను కచ్చితంగా చేయించుకొని పంటలను ఎంచుకొని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించుకోవాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు మరియు వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల క'న్నీటి' కష్టాలు

విశాలాంధ్ర - హెరాళగుంద : ఎల్లెల్సీ దిగువ కాలువకు గత నెల 25న తుంగభద్ర బోర్డు అధికారులు నీటిని నిలిపివేయడంతో పంట రక్షణ కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారు .ఖరీఫ్ సీజన్‌కు కాలువలో సాగు, త్రాగునీరు సరఫరా అయ్యాయి. తుంగభద్ర డ్యామ్ లో తగినన్ని నీటి సామర్థ్యం లేకపోవడంతో అధికారులు రబిసీజన్‌కు ఎల్ఎల్సీ కాలువలో నీటిని నిలిపివేశారు. కాలువ నీటిని నమ్ముకుని రైతన్నలు పత్తి,మిరప, జొన్న ఇతర పంటలు వేసుకున్నారు. నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో రైతన్నలు ఉన్న కొద్దిపాటి నీటిని విద్యుత్ మోటర్లు, ఆయిల్ ఇంజన్లు, నీటి ట్యాంకర్లతో పంట పొలాలకు నీటి సరఫరా చేస్తున్నారు .మిరప పంట పండించడానికి లక్షలాది రూపాయలు ఖర్చు వస్తుందని అయితే కాలువలో నీరు నిలిపి వేయడంతో పెట్టిన పెట్టుబడి రాక పంట ఎండిపోతే తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోయారు.

పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి - సీపీఐ

విశాలాంధ్ర–మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని నాలుగు మండలాల్లో రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి. విజయభాస్కర్ యాదవ్ గురువారం. సింగరాజుపల్లితాండ రోడ్డులో రాస్తా రోకో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన అటువంటి. మిరప. పంటకు 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టినారన్నారు. రైతులు పండించిన పంటలకు కనీసం రూ. 50 వేలపైన క్వింటాల్‌కు గిట్టుబాట్లు ధరలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీని విడుదల చేసి రైతులకు రుణాలు మాఫీ చేసి. రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ , గొబ్రియేలు, హనుమంతు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నోటీసుల పేరుతో అంగన్వాడీలను వేధించడం సరికాదు

విశాలాంధ్ర -పెద్దకడబూరు: నోటీసుల పేరుతో అంగన్వాడీలను వేధింపులకు గురి చేయడం సరికాదని తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రమైన పెద్ద కడబూరులోని స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షచేస్తున్న అంగన్వాడీలకు ప్రభుత్వం తరపున సూపర్ వైజర్లు, వీఆర్వోలు నోటీసులు ఇవ్వడానికి వచ్చారని నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడీ కార్యకర్త థెరీసమ్మ అస్వస్థతకు గురై స్పృహ కోల్పోవడంతో దీక్షలు చేస్తున్న అంగన్వాడీలు ఆందోళనకు గురైయ్యారు. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సిఐటియు నాయకులు తిక్కన్న ఆధ్వర్యంలో అధికారులకు నచ్చచెప్పి అంగన్వాడీల న్యాయమైన కోరికలు నెరవేర్చేంతవరకు పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. అంగన్వాడీలకు ఏదైనా జరిగినా, ఇబ్బందులకు గురి చేసినా అధికారులపైన న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, తలారి అంజి, బొగ్గుల నరసన్న, ఎం.జి.నరసన్న, హను మంతు, దినకర్, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరులో కొంతమంది రేషన్ డీలర్లు ప్రజలకు అందించాల్సిన చక్కెర,బ్యాల్లు అక్రమంగా మార్కెట్‌కి తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, అటువంటి రేషన్ డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శిలి జి.రంగన్న, ఇన్సాఫ్ కమిటీ పట్టణ కార్యదర్శి కేసి జబ్బర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టాక్ పాయింట్ నుండి పట్టణంలోని 44 రేషన్ డీలర్ షాపులకు సరుకులు వస్తాయని కానీ ప్రజలకు వేయకుండా బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం జరుగుతుందన్నారు. ప్రజలునిలదీస్తే ఈనెల చక్కెర వచ్చింది.. బ్యాల్లు రాలేదు, ఇకపోతే బ్యాల్లు వచ్చాయి.. చక్కెర రాలేదుని ప్రజలను తికమక పెట్టి,రేపు నెల వస్తాయని అబద్ధాల మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా స్టాక్ పాయింట్‌లో 50 కిలోల బియ్యం సంచి నుంచి అక్కడనే 2కిలోలు తీసేసి,రేషన్ షాపులకు పంపితే, డీలర్‌షాపుల్లో కిలో బియ్యాన్ని తీయడం జరుగుతుందన్నారు. ఈవ్యవహారం మొత్తం ఎమ్మిగనూరు స్టాక్ పాయింట్‌లోని ఓ ప్రైవేట్ ఉద్యోగి కను సన్నుల్లో చీకటి వ్యాపారం నడుస్తుందని, కాబట్టి ప్రజలకు అందాల్సిన రేషన్ సరుకులు పక్కదారి పట్టిస్తున్న రేషన్ డీలర్ల పై తాహశీల్దార్, చర్యలు తీసుకుని వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అంగన్‌వాడీల అలుపెరగని పోరు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం/ విజయవాడ చిట్టినగర్: అంగన్‌వాడీలు అలుపెరగని పోరు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినా ఏమాత్రం వెనుకాడడం లేదు. పైగా ఆందోళనలను మరింత ఉధృతం చేశారు. గురువారం అంగన్‌వాడీల ఉద్యమం 31వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగించారు. దీనిలో భాగంగా విశాఖపట్నంలో గురువారం అంగన్‌వాడీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా నెల రోజులుగా పోరాటం చేస్తున్న అంగన్‌వాడీలను అభినందించారు. ఇటీవల కాలంలో అంగన్‌వాడీలది గొప్ప పోరాటమని కొనియాడారు. అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం దిగిరాకపోతే వామపక్ష పార్టీలు, తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన అండగా నిలిచి పోరాటంలోకి దిగుతాయని హెచ్చరించారు. అంగన్‌వాడీల పోరాటంపై ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించడం సిగ్గుచేటని విమర్శించారు. అంగన్‌వాడీలు నిరసనలు చేస్తుంటే అరెస్టులు చేయడం, విధులకు హాజరు కాకపోతే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరించడాన్ని ఖండించారు. మీరు ఎస్మాను ప్రయోగిస్తే ప్రజలు ఓటు హక్కును ఉపయోగించి సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో సమస్యలను పక్కనపెట్టి తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చున్న సీఎం జగన్, వచ్చే ఎన్నికలకు ఎమ్మెల్యేలను బదిలీలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర పాలన గాలికి వదిలేశారని విమర్శించారు. రాజకీయాలు తప్ప పరిపాలన ఈ ముఖ్యమంత్రికి చేతకాదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, జి.ఎస్.జె.అచ్యుతరావు, ఎస్.కె.రెహమాన్, కె.సత్యాంజనేయ, క్షేత్రపాల్, పి.చంద్రశేఖర్, ఆర్.శ్రీనివాసరావు, ఎం.మన్మధరావు, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాలతో సీఎంకు వినతిపత్రం: అంగన్‌వాడీ జేఏసీ నేతలు

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి తక్షణమే ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరుతూ కోటి సంతకాలతో వినతి పత్రం అందజేయనున్నట్లు అంగన్‌వాడీ కార్మికుల జేఏసీ నేతలు తెలిపారు. విజయవాడ గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద అంగన్‌వాడీ కార్మికుల దీక్షా శిబిరంలో వారు మీడియాతో మాట్లాడారు. ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ, సీఐటీయూకు చెందిన ఆంధ్ర ప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్, మినీ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, అధ్యక్షులు బేబీ రాణి, ఐఎఫ్‌టీయూకు చెందిన ఏపీ ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఆర్.జ్యోతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికుల సమస్యలపై మూడు పర్యాయాలుగా మంత్రుల కమిటీతో జరిపిన చర్చలు ఫలించలేదన్నారు. పాలక పెద్దల్లో చిత్తశుద్ధి కొరవడటమే ఇందుకు కారణమని విమర్శించారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా ఎస్మాను ప్రయోగిస్తూ జీవో నంబర్ 2ను జారీ చేయటం సమంజసం కాదన్నారు. ఎస్మాను ప్రయోగించినప్పటికీ అంగన్‌వాడీలు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్లకు షోకాజు నోటీసులు ఇస్తూ, అధికారుల ద్వారా అన్ని జిల్లాల్లోని కార్మికులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తోందని మండిపడ్డారు. తక్షణమే ఎస్మా జీవో నంబరు 2ను రద్దు చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, లబ్ధిదారుల నుంచి కోటి సంతకాలు సేకరించి సీఎం జగన్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగను కూడా షామియానా ఉద్యమ శిబిరాల్లోనే నిర్వహించడానికి నిర్ణయించామని, భోగి మంటల్లో అంగన్‌వాడీ టీచర్లకు, మినీ టీచర్లకు, హెల్పర్లకు ఇచ్చే నోటీసులను కాల్చివేస్తామని, సంక్రాంతి పండుగ తర్వాత కూడా తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

భూయాజమాన్య హక్కు చట్టాన్ని

రద్దు చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ: భూ యాజమాన్య హక్కు చట్టం 2023ని తక్షణం రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. విశాఖలో జిల్లా కోర్టు వద్ద ఈ చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న న్యాయవాదుల నిరసన దీక్షా శిబిరాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టాన్ని భూ కబ్జాదారుల కోసమే తెచ్చారని ప్రజలు భయపడుతున్నారని చెప్పారు. ఈ చట్టంపై రైతు సంఘాలతో సమగ్ర చర్చలు జరపలేదని అన్నారు. లాయర్ల అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. ఈ చట్టం నిబంధనలు తయారు కాలేదని, అందరితో చర్చిస్తామని మంత్రి ధర్మాన ప్రసాదరావు చెబుతున్నారని.., ఏకపక్షంగా దొడ్డిదారిన చట్టం తెచ్చి ఆ తరువాత చర్చలు జరుపుతామని చెప్పడం సబబు కాదని అన్నారు. మూడు నెలల్లో ఎన్నికల్లో ఉన్నాయని, కొత్త ప్రభుత్వం ఈ అంశాన్ని చూసుకుంటుందని అన్నారు. నీతి అయోగ్ ఈ చట్టం చేయాలని చెప్పిందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నదని, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు కూడా తొందరపడలేదని, ఈ చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తొందర పడుతోందని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా మెప్పు పొందడానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భూహక్కు చట్టాన్ని తీసుకువస్తోందని విమర్శించారు. వెంటనే భూ యాజమాన్య హక్కు చట్టం 2023ను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ విమల, జీఎస్‌జే అచ్యుతరావు, ఎస్కే రెహమాన్, కె సత్యంజనేయ, క్షేత్రపాల్, పి చంద్రశేఖర్, ఆర్ శ్రీనివాసరావు, ఎం మన్మధరావు, జి రాంబాబు, ఐఏఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ సురేష్ కుమార్, జాతీయ కమిటీ సభ్యుడు ఎం ఎస్ ఎం భగవతి, రాష్ట్ర కార్యదర్శి జీజే ఆర్ అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు జహా ఆరా, ఐఎం అహ్మద్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రభుత్వాలు కావు...

రాబందుల ప్రభుత్వాలు

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య విమర్శ

రాష్ట్ర నూతన కార్యదర్శులు వీరే

రాజమహేంద్రవరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలో కార్యదర్శులుగా దేగా ప్రభాకర్, కె. జగన్నాథం, వి.జమలయ్య, సి.మల్లికార్జున, బుడితి అప్పలనాయుడు ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్నికల ముందు వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని మోదీ, పండగ చేస్తామని జగన్ నమ్మబలికి అధికారంలోకి వచ్చి రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు జి.ఈశ్వరయ్య విమర్శించారు. రానున్న రోజుల్లో సమరశీల పోరాటాల ద్వారా పాల కులకు తగిన బుద్ధి చెప్పాలని గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. పంటల సాగుకు అవసరమైన విత్తనాలు ఎరువులు పురుగుమందుల ధరలు, కూలీ ఖర్చులు ఏటా పెరుగుతున్నాయనీ, పెట్టుబడి లకు తగ్గట్టు గిట్టుబాటు ధరలు కల్పిం చడంలో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫల మయ్యాయి అన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత లేకపోవడం వల్ల వ్యాపారుల దోపిడీకి అడ్డుఅదుపు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అడ్డుకోవాల్సిన పాలక ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌ను పెంచి పోషిస్తోంద న్నారు. అతివృష్టి అనావృష్టితో చేసిన అప్పులు తీర్చలేక అవమానభారంతో రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని వ్యవసాయ రుణాలు పూర్తిగా మాఫీ చేసి రైతులను రుణ విముక్తి గావించాలని, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని ఘోషిస్తున్న రైతు సంఘాల విజ్ఞప్తులను పెడచెవిన పెట్టిన మోదీ ప్రభుత్వం ఏకంగా వ్యవసాయాన్ని పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి ఏకకాలంలో ఇటు రైతులను అటు వినియోగదారులను దోపిడీ చేసేందుకు సాగు చట్టాలు తెచ్చింది అన్నారు. రాష్ట్రాల మధ్య నీటి తగువులను పరిష్కరించాల్సిన ప్రభుత్వం మరింత జటిలం చేస్తూ ఎగువ భద్ర పేరుతో, కృష్ణాజలాల పునసమీక్ష పేరుతో రాజకీయ స్వార్థానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలను కాలరాస్తున్నదన్నారు. తమది రైతాంగ ప్రభుత్వమని చెప్పుకుం టున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కేంద్రంలో బీజేపీ తీసుకుంటున్న రైతు వ్యతిరేక చర్యలను బేషరతుగా సమర్థిస్తూ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను కాపాడడంలో ఘోరంగా విఫలమయ్యా రన్నారు. మాట తప్పను, మడమ తిప్పను అన్న జగన్ రైతు భరోసా రాష్ట్ర వాటా 12 వేలకు బదులు 7500 ఇచ్చిన నాడే ఆయన వైఖరి బయటపడింది అన్నారు. ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రైతు భరోసా కేంద్రాలు వైసీపీ రాబందుల కేంద్రాలుగా మారాయన్నారు. కోట్ల రూపాయల ఖర్చు చేసి భవనాల కట్టినప్పటికీ స్థానికంగా రైతుల అవసరాలకు తగ్గట్టు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సమకూర్చడంలో విఫలమయ్యా రన్నారు. పర్యవసానంగా నకిలీల బెడదతో రైతులు నిలువునా నష్టపోతున్నారన్నారు. ప్రాజెక్టు లకు తగినన్ని నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రతి గ్రామానికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానన్న వాగ్దానం నెరవేరలేకపోయిం దన్నారు. నిధులులేమితో కాంట్రాక్టర్లు పరారవుతున్నారన్నారు. విలేకరుల సమా వేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మూలె వెంకట సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, ఉపాధ్యక్షులు బాలచంద్రయ్య, చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన నిరుద్యోగం

- యువతకు సన్నగిల్లిన ఉపాధి అవకాశాలు
- పట్టణాల కంటే గ్రామాల్లోనే అధికం
- సీఎంఐఈ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ: మోదీ ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు, రోజ్‌గార్ మేళాల పేరిట ప్రచార్భాటాన్ని కొనసాగిస్తుండగా అందుకు భిన్నమైన రీతిలో దేశంలో నిరుద్యోగం పెరిగిపో తుండటాన్ని సర్వేలు సూచిస్తున్నాయి. 20-24 ఏళ్ల వారికి ఉద్యోగాలు లేవని, గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయని చెబుతున్నాయి. నిరుద్యోగ రేటు 44.49శాతంగా ఉన్నట్లు సెంటర్ ఫర్ ఆనిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) నివేదించింది. 2023లో అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో 20-24 మధ్య వయస్కుల్లో నిరు ద్యోగ రేటు 44.49శాతానికి పెరిగిందని, 25-29 ఏళ్ల వారిలో 14.33శాతంగా ఉన్నదని తెలిపింది. 2023 జులై-సెప్టెంబరు త్రైమాసికంలో 20-24 ఏళ్ల వారి నిరుద్యోగ రేటు 43.65శాతంగా ఉంటే 25-29 ఏళ్ల వారిలో 13.35శాతంగా ఉందని తెలిపింది. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో 25-29 వయస్సుగల వారిలో నిరుద్యోగ రేటు 14 త్రైమాసికాల గరిష్ఠంగా నమోదైనట్లు సీఎంఐఈ వెల్లడించింది. 30-34ఏళ్ల వారిలో 10 త్రైమాసికాల గరిష్ఠ స్థాయిలో నిరుద్యోగం ఉన్నట్లు తెలిపింది. అక్టోబరు-డిసెంబరులో 2.49శాతంగా నమోదైందని తెలిపింది. అదే జులై- సెప్టెంబరు త్రైమాసికంలో ఇది 2.06శాతంగా ఉందని పేర్కొంది. పట్టణాలతో పోల్చితే గ్రామీణ స్థాయిలో నిరుద్యోగం ఎక్కువని సీఎంఐఈ వెల్లడించింది. 20-24 ఏళ్ల గ్రామీణ యువతలో నిరుద్యోగ రేటు 43.79శాతంగా ఉంటే 25-29ఏళ్ల వారిలో 13.06శాతంగా, 30-34 ఏళ్ల వారిలో 2.24శాతంగా ఉన్నట్లు నివేదించింది. అదే పట్టణాల్లో ఈ ఏడాది రెండవ త్రైమాసికం కంటే మూడవ త్రైమాసికంలో కాస్త మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపింది. 20-24 ఏళ్ల వారి నిరుద్యోగ రేటు 47.61శాతం నుంచి 45.98శాతానికి తగ్గగా 30-34 వయస్కులకు సంబంధించి 3.29శాతం నుంచి 3.04శాతానికి తగ్గిందని తెలిపింది. అదే సమయంలో 25-29 ఏళ్ల వారిలో నిరుద్యోగ రేటు 15.61శాతం నుంచి 16.54శాతానికి పెరిగినట్లు పేర్కొంది. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) డేటా కూడా సీఎంఐఈ గ్రామీణ నిరుద్యోగ డేటాను పోలివుంది. ఎంజీఎన్ఆర్ఈజీఏ లెక్కల ప్రకారం మూడవ త్రైమాసికంలో పనికి డిమాండు ఏటేటా 1.3శాతం మేర పెరుగుతుంది కానీ రెండవ త్రైమాసికంలో ఇది 15.1శాతం కంటే తక్కువగా ఉందని తెలుస్తోంది. మరోవైపు ఆర్థికవేత్తలు సీఎంఐఈ డేటా విశ్వసనీయతపై సందేహాలు వ్యక్తంచేశారు. సీఎంఐఈ నిరుద్యోగ రేటు నెల వారీగా మారుతూ ఉంటుందని, శాశ్వత ఉద్యోగాలు లేని అసంఘటిత రంగంపై ఆధారమే ఇందుకు కారణమని బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రధాన ఆర్థికవేత్త మదన్ సబ్నవిస్ అభిప్రాయపడ్డారు.

చిక్కుల్లో 'అన్నపూరణి'

- నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగింపు
- హిందువుల మనోభావాలు దెబ్బతిన్నట్లు వివాదం
- విశ్వహిందూ పరిషత్‌కు నిర్మాణ సంస్థ క్షమాపణ

న్యూఢిల్లీ: రాముడు మాంసం తిన్నాడు వంటి డైలాగులకు తోడు హీరో ముస్లిం, హీరోయిన్ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వారిగా చూపడంతో తమిళ చిత్రం 'అన్నపూరణి' వివాదాల్లో చిక్కుకుంది. హిందువుల మనోభావాలను కించపర్చినట్లుగా, లవ్ జిహాద్‌ను ప్రోత్సహించేలా ఈ సినిమా ఉందని విశ్వహిందూ పరిషత్ వర్గాలు మండిపడ్డాయి. సామాజిక మాధ్యమాల్లో దుమారం రేపాయి. వివాదం పెద్దది కావడంతో ఈ సినిమాను స్ట్రీమింగ్ నుంచి తొలగిస్తున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. ఈ చిత్రంతో హిందువుల మనోభావాలను దెబ్బతీసినట్లు హిందూత్వ కార్యకర్తలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. దీంతో చిత్ర నిర్మాత జీ5 క్షమాపణలు తెలుపుతూ విశ్వ హిందూ పరిషత్‌కు లేఖ పంపింది. 'అన్నపూరణి' గతేడాది డిసెంబరు 1న విడుదలైంది. ది గాడెస్ ఆఫ్ ఫుడ్ అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ సినిమా విడుదల రోజు నుంచే వివాదాలో చిక్కుకుంది. కొద్దిరోజుల క్రితం నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో కన్నడం, తమిళం, తెలుగు, హిందీ, మలయాళం భాషల్లో అందుబాటులోకి వచ్చింది. అయితే వివాదం పెరగడం, చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించిన నయనతార, జై, సత్యరాజ్‌లపై కేసులు నమోదు కావడంతో నిర్మాణ సంస్థ వెనక్కు తగ్గింది. 'అన్నపూరణి' చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్ తొలగించింది. 'ఎవరి మతపరమైన మనోభావాలను దెబ్బతీయడం మా ఉద్దేశం కాదు. మా సహ-నిర్మాతల్లో హిందువులు, బ్రాహ్మణులు ఉన్నారు. ఎవరినీ కించపర్చాలను కోలేదు. అలా జరిగినందుకు చింతిస్తున్నాం. ఆయా వర్గాలను క్షమాపణ కోరుతున్నాం' అని జీ5 సంస్థ పేర్కొంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్‌తో ఈ చిత్రం గతేడాది డిసెంబరులో తమిళనాడు థియేటర్లలో ప్రదర్శించబడింది. హిందూ ఐటీసెల్ అనే సంస్థ ముంబైలో నయనతార సహా చిత్ర బృందంపై ఎఫ్ఐఆర్‌ను ఈనెల 8న దాఖలు చేసింది. సినిమా నిర్మాతలతో పాటు ప్రసార మాధ్యమం నెట్‌ఫ్లిక్స్ ఇండియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. తమ మనోభావాలు దెబ్బతీసేలా చిత్ర నిర్మాతలు రాముడిని కించపరిచారని శివసేన మాజీ నేత రమేశ్ సోలంకి ఆరోపించారు. లవ్ జిహాద్‌ను ప్రోత్సహించేలా సినిమా ఉందని, నిర్మాతలపై చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్నపూరణి దర్శకుడు నీలేశ్ కృష్ణ, నయనతార, నిర్మాతలతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఇండియాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. కొన్ని డైలాగులు హిందూ వుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని విశ్వహిందూ పరిషత్ నాయకుడు శ్రీరాజ్ నాయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో విశ్వ హిందూ పరిషత్‌కు జీ స్టూడియోస్ క్షమాపణలు చెబుతూ ఈ చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించింది.

'అన్నపూరణి' కథేంటి?

తమిళనాడులోని శ్రీరంగం ఆలయంలో రంగరాజ్ (అచ్యుత్ కుమార్) చెఫ్. ఆయన కుమార్తె అన్నపూరణి (నయనతార). చిన్నప్పటి నుంచే తండ్రిని చూస్తూ చెఫ్ కావాలని అనుకుం టుంది. అయితే బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన ఈమె.. మాంసాహారం ముట్టుకోవడం కూడా పాపం అని తండ్రి అంటాడు. అన్నపూరణి చెఫ్ అయిందా? అనుకున్నది సాధించిందా? ఇందుకోసం ఎన్ని సవాళ్లను ఎదుర్కొంది అనేదే 'అన్నపూరణి' కథ.

విషమంగానే అంజాన్ ఆరోగ్యం

- లక్నో మాయో ఆసుపత్రిలో చికిత్స
- డి.రాజా పరామర్శ

న్యూఢిల్లీ: సీపీఐ జాతీయ కార్యదర్శి, అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ ఆరోగ్యం విషమించింది. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో తొలుత ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స అందించారు. చివరి రోజులు లక్నోలో గడపాలన్న అంజాన్ కోరిక మేరకు ఆయనను ఉత్తరప్రదేశ్ రాజధాని నగరంలోని మాయో ఆసుపత్రికి తరలించారు. అంజాన్ కుటుంబం అక్కడే ఉంటుంది. ఈ మేరకు సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఎక్స్ మాధ్యమంగా తెలిపారు. అంజాన్ ఆరోగ్యం గురించి సమాచారం అందిన వెంటనే రాజా ఆసుపత్రికి చేరుకున్నారు. ఎప్పటికప్పుడు వైద్యుల నుంచి అంజాన్ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకుంటున్నట్లు సీపీఐ ప్రకటన తెలిపింది. అతుల్ కుమార్ అంజాన్ ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తల్లడిల్లిపోయారు. ఆయన కోలుకుంటారని ఆకాంక్షిస్తున్నారు. కాగా, అంజాన్ సీపీఐ డైనమిక్ నేత. మంచి వక్త, రచయిత కూడా. విద్యార్థి ఉద్యమం నుంచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. చాలా కాలం పాటు లక్నో యూనివర్సిటీ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా ఉన్నారు. అంజాన్ లక్నోలోని స్టేట్ బోర్డ్ స్కూల్‌లో చదువుకున్నారు. 1967, 1972, 1976, 1983 సంవత్సరాలలో లక్నో విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఎల్ఎల్‌బీ పట్టాలు పొందారు. 1978లో అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఉత్తరప్రదేశ్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన క్రమంగా జాతీయ అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు. ఆయన ఘోసి (లోక్‌సభ నియోజకవర్గం) నుంచి సీపీఐ అభ్యర్థిగా అనేకసార్లు పోటీ చేశారు.

ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం

- 25 కల్లా పోలింగ్ స్టేషన్లు, వసతుల కల్పన
- చెక్ పోస్టుల్లో పటిష్ఠ బందోబస్తు
- ప్రభుత్వ ప్రధానకారదర్శి జవహర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో డీజీపీ, వివిధ శాఖల ఉన్నత అధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సార్వత్రిక ఎన్నికలకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. శాఖల వారీగా ఏర్పాటు చేస్తున్న పోలింగ్ స్టేషన్లు, వాటిలో కనీస మౌలిక వసతుల కల్పన పనులను ఆయన సమీక్షించారు. ఈ పనులన్నింటినీ ఈ నెల 25 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్య, ఉన్నత విద్య, పురపాలక శాఖకు చెందిన పాఠశాలలతో పాటు గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు, పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాల్లో పోలింగ్ స్టేషన్లు పెద్ద మొత్తంలో ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల నిర్మాణం తప్పని సరిగా చేపట్టాలని, విద్యుత్ సౌకర్యంతో పాటు లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్, తాగునీరు, టాయిలెట్లు తప్పని సరిగా ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించారు. మద్యం అక్రమ రవాణాను అరికట్టడం, పటిష్ఠ పోలీస్ బందోబస్తు, చెక్ పోస్టుల ఏర్పాట్లు, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం, విచారణలో ఉన్న కేసులకు సంబంధించి త్వరలో ఛార్జిషీట్లు ఫైల్ చేయడం తదితర అంశాలపై సమీక్షించారు. అన్ని కీలక కేంద్రాల్లో పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి రాష్ట్రాల సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటుతో పాటు పోలీస్ బలగాలను మోహరించాలని సూచించారు.

31 నుంచి పార్లమెంట్

1న మధ్యంతర బడ్జెట్

న్యూఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 31 నుంచి జరగబోతున్నాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన ఓటాన్ అకౌంట్ లేదా మధ్యంతర బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోంది. ఫిబ్రవరి 9 వరకు పార్లమెంటులో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 31న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నది. ఈ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ కాగా సార్వత్రిక ఎన్నికల తర్వాత ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెడుతుంది. 17వ లోక్‌సభ పదవీ కాలం జూన్ 16తో ముగియనుంది. బడ్జెట్ సమావేశాల తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. కాగా, 2019లో మార్చి 10న సార్వత్రిక ఎన్నికలను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే.

'మతం వ్యక్తిగతం... పండుగలు సార్వత్రికం'

రామ మందిరానికి ఆహ్వానాల వివాదంపై టీఎంసీ నేత వ్యాఖ్య

న్యూఢిల్లీ: అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానాల వేళ రాజకీయ నాయకుల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఇదే క్రమంలో మతం వ్యక్తిగతం... పండుగలు సార్వత్రికం' అని తృణమూల్ నేత డెరెక్ ఓ బ్రెయిన్ అన్నారు. 2011లో తమ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ చేసిన ఈ మాటలను గుర్తుచేస్తూ వాటిలోని వాస్తవికను తోసిపుచ్చలేమని ఎక్స్ మాధ్యమంగా పేర్కొన్నారు. రామ మందిరం ఆహ్వానాలను ప్రతిపక్షాల నాయకులు కొందరు తిరస్కరిస్తుండటంతో డెరెక్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, అధీర్ రంజన్ చౌదరి ఇప్పటికే ఆహ్వానాలను సున్నితంగా తిరస్కరించారు. ఇదేదో రాజకీయ ప్రాజెక్టుగా చెప్పుకునే ప్రయత్నం ద్వారా వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ యత్నిస్తోందని కాంగ్రెస్ పార్టీ దుయ్యబట్టింది. ఇంతకుముందు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి కూడా అయోధ్యకు రాబోనని ప్రకటించారు. టీఎంసీ అధినేత్రి హాజరుపై స్పష్టత రాలేదు. అయితే ఇతర వర్గాలను మినహాయింపు ఉత్సవాలను తాను ప్రోత్సహించబోనని మమత తాజాగా వ్యాఖ్యలు చేశారు. 'నాకు ఇంకేమి పని లేదన్నట్లుగా అయోధ్యలో రామ మందిరంపై మాట్లాడాలని కోరితే... మతం అన్నది వ్యక్తులకు సంబంధించినది, పండుగలు అందరివి అని చెప్పా' అని ఆమె ఇటీవల వ్యాఖ్యానించారు. సమాజ్‌వాదీ పార్టీ అఖిలేశ్ యాదవ్ కూడా మతాన్ని రాజకీయం చేయరాదని నొక్కిచెప్పారు. మతం ముసుగులో బీజేపీ దాక్కుంటోందని ఎద్దేవా చేశారు. రామ మందిరానికి వెళతారా అన్న ప్రశ్నకు ఎవరిని ఆహ్వానిం చాలి... ఎవరిని కాదని నిర్ణయించేందుకు బీజేపీ ఎవరని అఖిలేశ్ ప్రశ్నించారు.

PRINTED & PUBLISHED BY EDUPUGANTI NAGESHWARA RAO, On Behalf of VISALAANDHARA VIGANANA SAMITI, PRINTED AT AMODA PUBLICATIONS PVT. LTD, AMODA PRESS, Andhra Jyothi Buildings, S.No: 1/1 & 1/2, Near Indus High School,Gooty Road, Pandipadu Grama Panchayati, KURNOOL, ANDHRA PRADESH, PUBLISHED AT VISALAANDHRA VIGNANA SAMITI, C.R.BHAVAN, SAPTAGIRINAGAR, KURNOOL, ANDHRA PRADESH. EDITOR : R.V. RAMARAO. RNI NO:APTEL/2013/54446. Postal: Regd. No.VJA: VJ/042/2024-26, Phones : 08518-255522,255555, Fax No. 277721, E-Mail : visknl@ yahoo.com

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 12, జనవరి 2024

డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగిస్తాం...

విశాలాంధ్ర-డోన్ : ఏస్మాచట్టంతో జీవో నెంబర్2తో నోటీసులతో అంగన్వాడీలను బెదిరిస్తే, చూస్తూ ఊరుకోమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ జిల్లాకు కో కన్వీనర్ జులేఖ హెచ్చరించారు.గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎం.పుల్లయ్య, జి. అబ్బాస్ ఆధ్వర్యంలో కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీలు 31 రోజులుగా సమ్మె చేస్తున్న కనీస స్పందన లేకుండా వ్యవహరించడం సిగ్గుమాలిన చర్యని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ రెండు ద్వారా అంగన్వాడీలను బెదిరించాలని చూస్తే ఊరుకునే పరిస్థితి లేదని తగిన గుణపాఠం చెప్పడానికి అంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. విధుల్లో చేరకపోతే తీసేస్తామని నోటీసులు ఇచ్చి బెదిరించాలని చూస్తే కోర్టులో ఈ ప్రభుత్వానికి చివాట్లు తప్పవని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె ఉధృతాన్ని కూడా సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. కె. రామమోహన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ డోన్ అధ్యక్షురాలు ఎస్తేరమ్మ, సెక్టార్ లీడర్స్ విజయలక్ష్మి, విజ్జి, మంగమ్మ, సరళ, స్వర్ణ ,నిర్మల, సుగుణమ్మ, శ్రీదేవి, నాగేంద్రమ్మ, నీరజ అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నూతన శాఖ ఏర్పాటు - రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్

విశాలాంధ్ర- బండిఆత్మకూరు: నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామంలో దాదాపు 26 కుటుంబాల వ్యవసాయ కూలీలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన శాఖను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ హాజరయ్యారు. ఆయనతోపాటు నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కే రాధాకృష్ణ,ఏ సుబ్బరాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కష్టజీవుల సమస్యలపై ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం,99 సంవత్సరాల గా కృషి చేస్తున్నదని, పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతకాలంటే ప్రభుత్వ భూములు పేదలకు పంచవలసిందే నన్నారు.లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడడం బాధాకరమని ఆయన అన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా ఒక సెంటు స్థలం కూడా నోచుకోలేని పేదలు రోజురోజుకు పెరిగిపోతున్నారని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలలో అనేక నియమ నిబంధనలు పెట్టి అర్హులను పథకాలకు దూరం చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు అభినందనీయమని గ్రామ సమస్యలతో పాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై పేద ప్రజలు ముందుకు వచ్చి పోరాటాలు కొనసాగించాలనికోరారు. పోరాటాలు ద్వారానే మన సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పోరాడి తమ కాళ్ళపై నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయ కూలీలకు వరం లాంటి పథకమని, అయితే గ్రామీణ కూలీలు ఉపయోగించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. నేడు కేంద్రం లో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం పథకాన్ని తూట్లు పొడుస్తు, నిర్వీర్యం చేస్తూ,అనేక కొత్త కొత్త నిబంధనలు తీసుకువచ్చి ఈ పథకాన్ని గ్రామీణ పేదలను దూరం చేయాలని కుట్ర జరుగుతున్నదని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలో ఒక కుటుంబానికి 50 రోజులు కంటే ఎక్కువ పనిదినాలు కల్పించడం లేదని అన్నారు.200 రోజులు పని దినాలు కల్పించడం లో అధికారులు విఫలం చెందారన్నారు. జిల్లాలో అధికార పార్టీకి చెందినవారు వ్యవసాయ కూలీలకు పనులు కల్పించకుండా యంత్రాలతో పనిచేస్తున్నారని అన్నారు.జిల్లాలో ఇప్పటికి అంటరానితనం, రెండు గ్లాసుల పద్ధతి ఉందన్నారు. వ్యవసాయ కూలీలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందని కనీసం రోజుకు 80 రూపాయల కూలి కూడ పడడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ప్రతాపు, బలవద్దిరాజు గోస్పాదు లక్ష్మీ దేవమ్మ, కొత్తపల్లి వెంకట శివుడు హరినాథ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు. దాదాపు 26 కుటుంబాలు రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు సమక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం లో చేరినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి కే రాధకృష్ణ, సుబ్బారాయుడు లు తెలిపారు.అనంతరం 7 మందితో గ్రామ నూతన కమిటి ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

నాటుసారా స్థావరాలపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు పోలీసు స్టేషన్ పరిధిలోని హనుమాపురం గ్రా మ శివారుల్లో కొండ ప్రాంతం లో నాటుసారా తయారీ స్థావ రాలపై గురువారం ఎస్ఐ మ హేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు చేశారు. ఈ దాడుల్లో మొత్తం 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై నలు గురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ కుమార్ మాట్లాడుతూ అక్రమంగా నాటుసారా తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ కుండా ప్రశాంతమైన జీవితం గడపాలని హితవు పలికారు. ఇందులో స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

విశాలాంధ్ర- హెరాళగుంద :మండలంలోని నేరానికి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామిని ఆలూరు నియోజకవర్గం మాజీ టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్, టిడిపి యువ నాయకుడు గిరి మల్లేష్‌గౌడ్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు .అమావాస్య సందర్భంగా మాల మల్లేశ్వర స్వామి ఆలయంతో పాటు హెలగుంద సిద్దేశ్వర స్వామికి ఆలయ ధర్మ కర్త రాజా పంపన గౌడ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబన్న దర్గ, చినిగి సాబ్‌దర్గ, ఎల్లార్తి షేక్షావలి శేషావలి దర్గాలలో భక్తులు ప్రత్యేక ఫాతిహాలు చదివించారు .భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. అమావాస్య సందర్భంగా భూదేవికి పూజలు చేసి వ్యవసాయ పనులను రైతులు ప్రారంభించారు. హెరాళగుందలో నూతనంగా నిర్మించిన గాయత్రీ దేవి ఆలయంలో పూజలు ఘనంగా జరిగాయి. దేవి ఆలయాన్ని భక్తులు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు ,ఆలయాల్లో రాత్రి భజన కార్యక్రమాలు జరిగాయి.

రాజకీయ అవకాశాలు కల్పించని పార్టీలను ఓడిస్తాం

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కర్నూలు జిల్లాలో కురువ,మదాసి కురువ మదారి కురువలకు రాబోయే 2024ఎన్నికల్లో యంపీ, ఎమ్మెల్యే స్థానాలను కేటాయించని పార్టీలను చిత్తుచిత్తుగా ఓడిస్తామని మదాసి కురువ, మదారి కురువ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రవికుమార్ అన్నారు.కర్నూలు నగరంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మదాసి కురువ, మదారి కురువ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రవికుమార్,డాక్టర్ లక్ష్మీ ప్రసాద్,వైస్ చైర్మన్లు మదాసి కురువ తిరుమలేష్ ,కె.బలరాం, బత్తిన కిరణ్ కుమార్,కురువ మహేంద్ర,పర్ల కురువ మహానంది కురువ ఎల్లప్పలు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు కర్నూలు జిల్లాలో కురువ,మదాసి కురువ/మదారి కురువ సామాజిక వర్గం జనాభా తక్కువ ఉందన్న తప్పుడు సర్వే రిపోర్టులు చూపించి ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను కేటాయింపులో కురువ సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యానికి గురిచేస్తుందన్న విషయం జేఏసీ దృష్టికి వచ్చినది అలాంటి పరిస్థితే ఏర్పడితే కురువ, మదాసి కురువ/మదారి కురువ సామాజిక వర్గం అలాంటి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించడానికి సిద్ధంగా ఉందని రాజకీయ పార్టీలను హెచ్చరించారు. తప్పుడు సర్వే రిపోర్టుల ప్రకారం తీసుకున్న నిర్ణయాలను పార్టీలు తక్షణమే సరిదిద్దుకుని కర్నూలు జిల్లాలో 4లక్షలకు పైగా కురువ సామాజిక వర్గం ఓటుబ్యాంకు కలదన్న విషయం గ్రహించి జిల్లాలో యంపీ,రెండు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేసారు. నాయకులు తమసాటి కులాలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీలు ఓబిసీ, ఒసీలను కలుపుకుని ఎన్నికల్లో పోటీ చేయడానికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నారని కురువలను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీలకే అండగా నిలుస్తామని లేని పక్షంలో అన్ని నియోజకవర్గాల్లో కురువలు ఇండిపెండెంట్లుగా పోటీ చేయడం,నోటాకు ఓటు వేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కురువ పురుషోత్తం, కురువ శ్రీనివాసరావు,కురువ నాగరాజు, కురువ శ్రీనివాసులు, చెరుకలపాడు రామాంజి,వెల్దుర్తి గోపాల్,కురువ మద్దిలేటి,కల్లూరు భాస్కర్,పర్ల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల పురోగతి విజయవంతం చేయండి

విశాలాంధ్ర-బనగానపల్లె : నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు రాజకీయాలకుతీతంగా శుక్రవారం (నేడు) ఏర్పాటు చేసినట్లు షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ , న్యాయవాది అబ్దుల్ ఖైర్ గురువారం తెలిపారు. ముస్లింల పురోగతి ఎప్పుడు, ఎలా అనే అంశంపై బిఆర్ సిరాజ్ ఉర్ రహేమన్ భారీ ప్రసంగం కార్యక్రమం ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఖైర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు అన్నదమ్ముల వలే కలిసి ఉండి ముస్లిం అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మైనార్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శి అత్తార్, జాహీద్ హుస్సేన్, సైకిల్ షాప్ మహబూబ్‌వలి, చక్రవర్తి సాదక్, సంఘం హెూటల్ హైదర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బీసీల ద్రోహి వైయస్ జగన్

విశాలాంధ్ర- డోన్ రూరల్: బీసీ కులాలకు తీవ్ర అన్యాయం చేసిన బీసీలకులాల ద్రోహి వైయస్ జగన్ అని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శులు నాగేశ్వర యాదవ్ వలసల రామకృష్ణ , నంద్యాల బిసి సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అంటేనే బిసి ల పార్టీ అని, నారా చంద్రబాబు నాయుడును బిసి లందరు కష్టపడి గెలిపించుకుంటేనే బీసీ లకు న్యాయం జరుగుతుందని. బీసీలు వైసీపీ వైపే అంటూన్నారే తప్ప బీసీ లకు న్యాయం జరగడం లేదని నిప్పులు చెరిగారు.కర్నూలు జిల్లా ఎంపీ డాక్టర్ సంజీవ కుమార్ ఎందుకు రాజీనామా చేశారో చెప్పాలని ప్రశ్నించారు.వైసీపీ పార్టీలో బిసి పదవులైతే ఇచ్చారు కానీ ఎటువంటి అధికారం ఇవ్వలేదని. కాబట్టి బీసీ నాయకులు లందరు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపుకు కృషి చేయవలసినదిగా కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు, డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య,యూనిట్ ఇంచార్జ్ ఈశ్వరయ్య,నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ కమిటీ నాయకులు జయ్యన్న, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీరాములు , పెద్దసంఖ్యలో బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు: ఆశ వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గద్దెనికి ఆదమరిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నంద్యాల జిల్లా అధ్యక్షులు వి రఘురాంమూర్తి అన్నారు. గురువారంనందికొట్కూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు ఆశా వర్కర్ల సమస్యలతో కూడినటువంటి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలపరిష్కారానికై ఏపీ హెల్త్ ఆశ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో ఆందోళన నిర్వహించడం జరుగుతుందని ఆశా వర్కర్లకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు 26,000 జీతం ఇవ్వాలని పని భారాన్ని తగ్గించి, ప్రభుత్వ సెలవులు ,మెడికల్ ,వెటర్నరీ లీవులు ఇవ్వాలని 10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, నెలకు పెన్షన్ 10, వేలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేసి ఇళ్లస్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అదేవిధంగా మరణించిన కుటుంబంలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలన్నారు. పై సమస్యలు పరిష్కరించి జగన్మోహన్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని వారు హితవు పలికారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లను చైతన్యపరిచి ఉద్యమానికి శ్రీకారం చూడతమని హెచ్చరించారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు మహానంది దినేష్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం.. అభివృద్ధి చేసి చూపిన దమ్మున్న ప్రభుత్వం వైసీపీనే

విశాలాంధ్ర-నంద్యాల : వైసీపీ ప్రభుత్వం గ్రాఫిక్స్ జిమ్మిక్కులను నమ్ముకున్న ప్రభుత్వం కాదని, అభివృద్ధి పనులు చేసి చూపించే దమ్మున్న ప్రభు త్వమని, ప్రచారాలు, ఆర్భాటాలు హంగులు లేని ప్రభుత్వమని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాల వన్ టౌన్ నుండి షాలిమార్ మసీదు వరకు రూ.26 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్‌లు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసాతో కలిసి ప్రారంభించారు. తాము అధికారంలో వచ్చిన తర్వాత నంద్యాల ఓల్డ్ టౌన్ రూపురేఖలను మార్చామని, ప్రత్యేకంగా దృష్టి సారించి అన్ని వార్డులలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరించి నిర్లక్ష్యానికి గురి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, కౌన్సిలర్స్ సాదిక్ భాష, కలాం భాష, ఆరిఫ్ నాయక్, తబ్రేజ్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలాముల్లా, పడగండ్ల సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ మునెయ్య, నాగరాజు, వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 512 ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - దేవనకొండ : రాష్ట్రంలోని సన్న చిన్న కారు, దళిత బలహీన రైతు కుటుంబాలు నష్ట పోయేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆంధ్ర ప్రదేశ్ భూ హక్కు చట్టం జీవో నెంబర్ 512 , 23/2023 ఆంధ్రప్రదేశ్ టైటిలింగ్ భూహక్కు చట్టం ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించు కోవాలని లోక్ సత్తా పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి రామదాసుగౌడు ప్రభుత్వానికి విన్నవించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్ట వ్యతిరేక విధానాలను లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జి గమనించి రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునివ్వడం జరిగినదనీ వారన్నారు .ఇప్పటికే రాష్ట్రంలోభూతగాదాలు మితిమీరి పోయా యని,ఈ చట్టం అమలు అయితే ఎవరికైతే అర్థ, అంగబలం ఉంటదో వారికే న్యాయం జరుగుతుం దని అలాగే ఈచట్ట ఉద్దేశం కోర్టులతో పని లేకుం డా స్థానిక ఎమ్మార్వోలు ఆర్డీవోలు జాయింట్ కలెక్టర్లు పరిష్కరిస్తారని ఈ చ ట్టంలో ఉంద ని వారన్నారు. ఒకవేళ ఇద్దరి మధ్య భూతగాదాలు ఏదైనా వస్తే స్థానిక రెవెన్యూ అధికారులే దీనికి న్యాయ సూత్రాలు చెప్పే విధంగా ఉందని వారన్నారు ఇద్దరి వ్యక్తులలో ఎవరైతే ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నారో వారికి అనుకూలంగానే రెవెన్యూ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో ఉన్న పెద్దల మెచ్చు కునేలా న్యాయ సూత్రాలు చెప్పే విధంగా ఈచట్టం ఉందని వార న్నారు. ఈచట్టంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరొకసారి దృష్టి సారించి ఎల్లకాలం మీరే ప్రభు త్వంలో ఉంటారని అనుకోకుండా వచ్చే ప్రభుత్వా లు కూడా మీరు తెచ్చే చట్టం అనుకూలం గా మార్చుకుంటాయని,వాటిని కూడా గమనించాల ని వారు తెలిపారు.

సోకాజ్ నోటీసులపై మా డిమాండ్లు పై లేదు

విశాలాంధ్ర-వెల్దుర్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డిఅంగన్వాడిల పై ఎస్మాను ప్రయోగించడం, జీఓ నెంబర్-2, సోకాజ్ నోటీసులు జారీ చేసేంత శ్రద్ధ న్యాయమైనడిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న అంగన్వాడిలపై లేకపోవడం దారుణమనిఅంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు ఆరోపించారు. ఈసందర్భంగా పట్టణంలోని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల ఆవరణలో చేపడుతున్నసమ్మె గురువారం నాటికి 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ చర్యలకు పిలిపించి, మా సమస్యలను వింటే ప్రభుత్వానికిఅర్థమయ్యేదని, అలాకాకుండా ప్రభుత్వ ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి మాపై దయాదాక్షిణ్యం లేకుండా సోకాజ్ నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటన్నారు.ఇప్పటి కైనా మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి, ఏ ఐ టి యు సి మండల అధ్యక్షుడు మాధవస్వామి,ప్రాజెక్ట్ ప్రధానకార్యదర్శి ఎస్.చాందినీ, అంగన్వాడివర్కర్లు మాధవి, సువర్ణ , రేణుక,వెంకటేశ్వరమ్మ, సుజాత, హారిక, గంగావతి, సావిత్రి, రేణుక, సెమినీ, శిరీషలతోపాటు 200ల మంది అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

సారాబట్టీలపై దాడులు

విశాలాంధ్ర - కల్లూరు : జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఉలిందకొండ పోలీస్ స్టేషన్ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న ట్రైనింగ్ డిఎస్పి పి.భావన ఆధ్వర్యంలో ఎస్సై నల్లప్ప సిబ్బంది గురువారం కొల్లంపల్లి తండాగ్రామం చుట్టుపక్కల ప్రాం తాలలో తాండ ప్రజలు కొంతమంది అక్రమంగా నాటు సారా తయారు చేయ దానికి ఏర్పాటు చేసుకున్న సారాబట్టీలపై దాడులు నిర్వహించి సుమారుగా 1800 లీటర్ల బెల్లం ఉటను ధ్వంసం చేయడం జరిగింది.త్వరలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా కొల్లంపల్లి తండా గ్రామ ప్రజలకు తెలియ జేయడం ఏమనగా అక్రమంగా నాటుసారా తయారుచేసి చుట్టుపక్కల గ్రామా లలో విక్రయిస్తున్న సందర్భంగా నాటు సారాను సేవించి కొంతమంది గొడవ లకు కారణం అవుతు, కొన్ని సందర్భంగా గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం వుంటుంది కావున కొల్లంపల్లి తండా గ్రామ ప్రజలు ఇప్పటినుంచి నాటు సారా తయారు చేయడం, విక్రయించడం మానుకోవాలని కోరడమైనది. సారా తయారీమానని పక్షంలో చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని, అట్టి వారిపై కూడా నమోదు చేస్తామని నాటుసారా తయారీదారులను హెచ్చరించారు.

పర్యావరణ పరిరక్షణకు చెత్త కుండిల ఏర్పాటు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహెూబిల క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అహెూబిలం మఠం అధికారులు శ్రీకారం చుట్టారు. అహెూబిలమఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేసికన్ సూచనలతో అటవీశాఖ అధికారులు ఎగువ, దిగువ అహెూబిల క్షేత్రాలలో పాటు నవ నారసింహులు కొలువు దీరిన క్షేత్రాలలోని వివిధ కూడలల్లో చెత్త కుండీలను ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా అహెూబిల దేవస్తానం కమ్యునికేషన్ అధికారి కిడాంబి సేతురామన్ మాట్లాడుతూ ఎగువ, దిగువ ఆహెూబిలాల్లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి వచ్చే భక్తులు ప్లాస్టిక్ బాటిళ్ళు ఏర్పాటు చేసిన చెత్త కుండీలలో మాత్రమే వేసి దేవస్తానం అధికారులకు సహకరించాలన్నారు. దయచేసి క్షేత్రానికి విచ్చేసే భక్తులు చెత్తను చెత్తకుండీలలోనే వేయాలన్నారు. రోడ్డు మీద,అడవిలో ఇష్టానుసారం చెత్త వేయవొద్దన్నారు. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించాలన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



విశాలాంధ్ర -నందికొట్కూరు:అఖిలభారత వడ్డె ఓబన్న సేవ సమితి ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 217వ జయంతి వేడుకలను గురువారం స్థానిక కొత్త బస్టాండ్ నుండి పటేల్ సెంటర్ వరకు ర్యాలీగా నిర్వహించి, బాణసంచా కాల్చి, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె శివమణి, తాలూకా అధ్యక్షులు నడిపి వెంకటేశ్వర్లు, హాజరై ఓబన్నకు ఘన నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర ఓబన్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి, నాయకులలో దేశ స్వాతంత్ర కాంక్షను కలిగించాడన్నారు. ఈ కార్యక్రమంలో బివిఎన్ రాజు, సంపంగి శివకృష్ణ, ఆర్ మల్లికార్జున, కొంచెపు చిన్న, వల్లేపు శివకృష్ణ,కేతన సురేష్, దండగుల రాఘవేంద్ర,దండ గుల మధు,శ్రీనివాసులు, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రా కదిలి రా బహిరంగ సభ ఘన విజయం

విశాలాంధ్ర- బనగానపల్లె: ఆళ్లగడ్డలో జరిగిన రా కదలిరా బహిరంగ సభ ఘన విజయం సాధించినట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే బనగానపల్లె నియోజకవర్గం లోని పెద్దవేంతుర్ల ఎత్తిపోతల పథకం, జోలధారసి రిజర్వాయర్, బనగాన పల్లె బైపాస్ రోడ్, కోవెలకుంట్ల బైపాస్ రోడ్ పూర్తి చేసేందుకు కృషిచేస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వంలో కుదేలైన నాపరాయి పరిశ్రమను ఆదుకుంటామని మరియు బనగానపల్లె నియోజక వర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వైసీపీ పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడాలి టీడీపీ పాలన లోనే రాష్ట్రానికి స్వర్ణ యుగం వస్తుందని స్పష్టం చేశారు.

బంగారమ్మ సన్నిధిలో...

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : మండలంలోని గనేకల్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీ బంగారమ్మ దేవి దేవర మహెూత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం బంగారమ్మ దేవతను కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గం ఇన్చార్జి నీలకంఠప్ప, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దిలీప్‌దోక,ఆదివాసి జిల్లాచైర్మన్ మారుతిరావు,పట్టణ కార్యదర్శి సాయినాథ్, యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, సుంకన్న,రామన్న యాదవ్ పలువురు దర్శించుకున్నారు. ఏపీ బోయవాల్మీకి సంఘం డివిజన్ అధ్యక్షుడు పరమేష్ ఆహ్వానం మేరకు దేవరఉత్సవాల్లో పాల్గొన్నట్లు మీడియాకు తెలిపారు. బంగారమ్మ దేవి ఆశీస్సులతో గనేకల్ గ్రామస్తులు సుఖ సంతోషాలతో వెలగాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు.అనంతరం పరమేష్ స్వగృహం వెళ్లి తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు చెప్పుకొచ్చారు.

విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణ అలవర్చుకోవాలి



విశాలాంధ్ర - డోన్‌రూరల్ : విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణ అలవర్చు కోవాలని గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి జివి శివారెడ్డి, డోన్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ అన్నారు. ఐటిఐ కాలేజ్‌లో వారు మాట్లాడుతూ ఆర్థికశాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవ తో ఏర్పాటు చేయబడిన కియా నాలెడ్జ్ హబ్ లోని ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉమ్మడి కర్నూలుజిల్లాలో ఎక్కడ లేనటువంటి నాణ్యతతో కూడిన ల్యాబ్స్ డోన్ ప్రభుత్వ ఐటిఐ కాలేజి లో కలవని ప్రశంసించారు. విద్యార్థులకు రహదారి భద్రత మరియు ప్రమాదాల నివారణపై అవగాన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్క విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ కు తప్పక దరఖాస్తు చేసుకోవాలని ఎల్ ఎల్ ఆర్ ఎగ్జామ్ కు ప్రిపేర్ అవ్వడానికి ప్రత్యేక శిక్షణ కల్పిస్తామని వారు పేర్కొన్నారు. అలాగే ఐటిఐ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పన అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.